మూర్తి

ఫుట్‌బాల్ గ్రౌండ్ అంతా చూడవచ్చినవారితో దీర్ఘచతురస్రంలా తయారయింది.

ఆడబోతున్న రెండు టీములూ గట్టివే! అందరూ మంచి ఆటగాళ్లే.

సరీగా ఇండియన్ స్టాండర్డ్ టయిము నాలు గయింది. సర్కసులో మొదట అందరూ క్యూలో పరిగెత్తుకుంటూవచ్చి ఒక రౌండుకొట్టి వెళ్ళి పోయినట్టుగా, రెండు టీముల్లోని ఆటగాళ్ళు ఒకరివెనుక ఒకరు ఎవరివేపు వారు గ్రౌండులో ప్రవేశించారు.

ఉత్సాహం పట్టలేని ఒక సుబ్బారావు బంతిని ఆకాశంలోకి తన్ని ఊరుకున్నాడు అందరివేపు గర్వంగా చూస్తూ.

"బోడిగొప్ప" అన్నది వసంత పక్కనున్న గిరిజతో జనాంతికంగా.

శ్యామల పక్కున నవ్వింది.

అంపైరు వేసిన విజిలుకు జవాబుగా ఆటగా ళ్ళందరూ మధ్యకు చేరుకున్నారు.

మరి రెండు నిమిషాలకు ఆట ప్రారంభమయింది. కుశాలరావు బంతిని 'పాసాన్' చేసుకుంటూ అడ్డు వచ్చిన ప్రత్యర్థులను తప్పించుకుంటూ గోలుకు ఇరవై గజాల దూరందాకా వెళ్ళి, బంతిని బలంగా తన్ని కళ్ళు మూసుకుని వెనక్కు తిరిగాడు.

"గోల్, గోల్!" అనే అరుపులు మిన్నుముట్టే నయి.

గోలు అయిపోయిందనుకుని కళ్ళు తెరిచి వెనక్కు తిరిగిన కుశాలరావుకు గోలుకీపరు హుసేన్ కబంధ హస్తాల్లో చిక్కుకున్న బంతి కనపడి ఉసూరు మన్నాడు.

మళ్ళీ ఆట మొదలయింది బంతి—బంతివెంబడి బూట్లకాళ్ళు పరిగెత్తుతున్నాయి. గెంతుతున్నయి. అవసరంవచ్చినప్పుడు తన్నుకుంటున్నయి.

వసంత, గిరిజ, శ్యామల వరసగా నిలబడి చూస్తు

—41 వ పేజీ చూడండి

హత్యకి కొత్తచెప్పులు

25-వ పేజీ తరువాయి

గుడ్విన్ తల్లిది.

పక్క ఊరులో వేక్ఫీల్డ్లో ఒక రైలుస్టేషను ఉంది. దానిదగ్గర పొదలలో నెత్తురుతో తడిసిన షర్టు ఒకటి దొరికింది. బోస్టన్ వెళ్లేబండిలో సోమవారం పొద్దున ఒక పొడుగాటివ్యక్తి ఎక్కడం స్టేషనులోవారు చూశారు.

33—సం. వయస్సుగల జార్జి ఛాంపియన్ పోలీసులకు దొరికిపోయాడుగాని అతను హత్యనేరానికి ఒప్పుకోలేదు. ఆదివారం గుడ్విన్ల ఇంటికి వెళ్లి తిరిగివచ్చేశానని చెప్పాడు. చిన్నపుస్తకం సంగతి తనకేమీ తెలియదన్నాడు.

నెత్తురు మరకల షర్టుసంగతి? అవును అది తనదే. రైలుబండికోసం కాచుకుని ఉండగా ముక్కునుంచి రక్తంకారింది. అందుకని దానిని అవతల పారేశాడు, అంతే.

ఛాంపియన్ని జెయిలుకి పంపించారు. అప్పటికి కాప్టెన్ డూగాన్ ఇంకా సెలవుమీదనే ఉన్నాడు. వచ్చినప్పటినుంచీ ఈ హత్యతప్పితే వేరే విషయమే మాట్లాడేవారుకాదు ఊరిప్రజలు. అతనికి ఒక చిన్నవిషయం తెలిసింది. శనివారంనాడు (హత్యకుముందు) ఫ్రెడ్బెర్టష్ ఒకజత బూట్లు కొన్నాడట.

జెయిలులో ఛాంపియన్ తనదుస్తులేమీ మార్చనన్నాడుట. కొత్తబూట్లు వేసుకుని ఉండటం అధికారులు గమనించారు. డూగాన్కి ఈ సంగతి తెలిసింది. బలవంతాన ఆ బూట్లను తీసుకుని బెర్టష్కి పాదరక్షలు అమ్మిన అంగడి అతనికి వాటిని చూపించారు. అతను, అవి తాను బెర్టష్కి అమ్మినవేనని నిర్ధారణ చేశాడు.

నేరారోపణ

ప్రాసిక్యూషన్వారు ఛాంపియన్ ఇంటిలోని నలుగురినీ చంపి తగులబెట్టాడని ఆరోపించారు. కాని బెర్టష్ కొత్తబూట్లు దొంగిలించకుండా ఉండలేకపోయాడు.

'జూరీ' జార్జి ఛాంపియన్ హత్యానేరంచేసినట్లు నిశ్చయించింది. మెయిన్ రాష్ట్రంలో మరణశిక్షలేదు కనుక అతనికి యావజ్జీవ కారాగృహనివాసం ఏర్పరచారు.

ఇదంతా జరిగి 62 సంవత్సరాలు కావస్తోంది. అసలు కాప్టెన్ జోడూగాన్కి 'ప్రశాంతంగా' ఉండే సెలవు దొరికిందో లేదో ఎవరికి తెలుసు? కనీ కనీసం 1901లో ఏ హత్యా జరగలేదు! ★

వాయిదా

24-వ పేజీ తరువాయి

న్నారు. గిరిజ, వాళ్ళ అన్నయ్య కూడ కాలేజీటీములో ఆడుతుండటంచేత వసంతను, శ్యామలనుకూడ బలవంతంచేసి తీసుకువచ్చింది ఆట చూడడానికి.

గిరిజ అన్న కుశాలరావు వసంతకు క్లాసుమేట్.

'మగవాళ్ళు ఆడుకునే ఆట మనం చూసేదేమిటి 'నేను రాను' అన్నది వసంత.

'ఫుట్బాల్ ఆడవాళ్ళుమాత్రం ఆడకూడదని ఆంక్ష ఏమీ లేదుగా— అమ్మమ్మకబుర్లు చెప్పక, త్వరగా బయలుదేరు' అని గిరిజ నచ్చచెప్పి తీసుకువచ్చింది.

పిల్లోగాకుండ ఇంకా పది, పదిహేనుమంది విద్యార్థినులు కూడ అక్కడికి రావడంతో వసంతకు కొంత ధైర్యం వచ్చింది.

దభీమని మీదపడిన బంతికి 'అనంకల్ప్రప్రతీకారచర్యగా' వసంత ఎగిరిపడి గావుకేక పెట్టింది. గిరిజ, శ్యామల, వసంతను చెరో రెక్కా పట్టుకుని భయం పోగొట్టారు.

అంత పరధ్యానంగా ఉండవద్దని సలహా ఇచ్చారు. వసంతకు అభిమానం ముంచుకువచ్చింది. పక్కనున్నవాళ్ళు పళ్ళికిలిస్తుంటే ఆమెకు వళ్ళు మండిపోయింది.

'అయినా ఇంతమంది నిలబడి చూస్తుంటే ఆ బంతి తనమీదే పడాలా! వెధవది ....'

వసంత గిరిజవేపు చూసింది. ఆక్షణంలో గిరిజ మొహం చాటంత చేసుకుని ఆట చూడటంలో లీనమయిపోయి, కింద కాలితో ముందు కూచున్న ఒక అర్భకుణ్ణి తన్నేస్తోంది.

'అదేమిటే! ఆ చిన్నపిల్లాణ్ణి అలా తన్నేస్తున్నావ్! వాడేం బంతి అనుకున్నావా!' అన్నది వసంత.

'అబ్బ! అదిగాదే! మా అన్నయ్యచూడు...... ఆ.. ఆ!..... ఈసారి గోలు తప్పదు. అరె. .... వాడొకడు కొంగలాగ. .వాడు అడ్డురాకుండ ఉంటేనా ఈపాటికి గోలు అయిపోయేది

'ఏడ్వ నీ బాధ ఏమిటి! నోరు మూసుకుని చూడలేవూ! మగాళ్ళతో సమానంగా అరుపులేమిటే' అన్నది వసంత.

గిరిజలోని ఉత్సాహమంతా దిగజారిపోయి— వెనక కర్ణుడు, శల్యుణ్ణి చూసినంత కోపంగా చూసింది.

కాని ఇంతలోకే ఆటగాళ్ళ కేకలు వారికి దగ్గరగా వినపడుతుండటంచేత గిరిజదృష్టి అటువేపు మళ్ళింది.

అప్పటికి ఆట మొదలుపెట్టి అరగంటయినా, ఒక గోలుకూడా అవలేదు. ఎప్పటికప్పుడు గోలు అయినట్టే గోలపెట్టడం, కొంచెంలో తప్పిపోవడం—జరుగుతున్నది.

ఈసారి ఎలాగంటేనేం కుశాలరావు బంతిని కార్నరుదాకా తీసుకువచ్చాడు.

ఈసారి తప్పకుండా గోలు అవుతుందని భాష్యం చెపుతున్నారు కొందరు.

'ఇదుగో—చూస్కో మరి! గోలు కొట్టబోతున్నాను' అని గర్వంగా ఛాతీ విరుచుకుని నాలుగువేపులా చూపు సారించిన కుశాలరావు కళ్ళకు అమందానందకరమయిన—నేత్రానందమయిన దృశ్యం అనగా వసంత—స్వీట్—వసంత పదిగజాల దూరంలో దృగ్గోచరమయింది. తన చెలికత్తెలతో వచ్చిన రాకుమార్తెలా ఉన్నది. అటూ, ఇటూ గిరిజ, శ్యామలా— మధ్య నిలబడిన వసంతను చూస్తుంటే—గ్రీకు(?) పురాణగాథల్లో—అభాగ్యుడయిన హీరో సింహాలతో పోట్లాడుతుంటే అతనికి హృదయం అర్పించిన రాకుమారి పై అంతస్తులోంచి ఆ దృశ్యం చూస్తున్నట్టుగా—ఇంకా ఇంకాగా అనిపించింది కుశాలరావుకు. అయితే ఇందాకటినుంచి తన ఆట వసంత చూస్తోందన్నమాటేగా!

ఉష్హర్! ఈ దెబ్బతో గోలే! ఈ ఛాన్సు పోతే మళ్ళీరాదు. అయితే కార్నర్ బాల్తోనే గోలు అవ్వాలి. ఈ దెబ్బను కాసుకోవడం గోలుకీపరుకు సాధ్యం కాదు

'ఉరే కుశ్రాలావ్ ఏమిటూ పరధ్యాన్నం. కానీ' అనిఅత నిదగ్గరగావచ్చి హెచ్చరించి వెనక్కి వెళ్ళిపోయాడు సుబ్బారావు.

తృళ్ళిపడి—ఒక్కసారి క్రీగంట వసంతవేపు చూచినవాడయి అత్యంతానందోత్సాహాలతో ఒళ్ళు పులకరించగా—ముందున్న బంతి అల్లకల్లోలమయ్యేలా ఎగిరి బలంకొద్దీ తన్నాడు కుశాలరావు.

దీర్ఘచతురస్రాకారపు ప్రేక్షకులు హాహాకారాలు చేశారు. ఎందుచేతనంటే అంతవరకు తప్పకుండా గోలవుతుందనుకుని ఉత్సాహపడుతున్న ప్రేక్షకులు కుశాలరావు తన్నిన బంతి గోలువేపు వెళ్ళడానికి బదులుగా గగనమార్గంగా ప్రయాణాని కుపక్రమించడమే!!

"అదేంపనిరా చవటా" అన్నాడు సుబ్బారావు కసిగా.

'వసంత' అన్నాడు కుశాలరావు అదోలా మొహం పెట్టి.

'నీ బొంద! ఆటంతా పాడుచేసి ఇంకా ఏదో పలవరింతకూడాను.'

'పలవరింతకాదురా సుబ్రావ్! రియల్లీ వసంత— ఆ! ఆ!! వసంత! అరె! అరె!" అతను అలా డైలాగులు చెబుతుండగానే, అతనిచేత తన్నబడిన బంతి వసంతనెత్తిన పడి—అక్కడినించి లేచి అయిదు తలల కవతలగాఉన్న సోమయాజులుమేష్టారి బట్టతలను తడిమి, దరిమిలా ఎగిరి కిందపడేపోయింది.

కావాలనీ, తనను అవమానించాలని, వేళాకోళం చేయాలనీ బంతి తనమీద పడేలాగ తన్నాడు కుశాలరావుఅని అపోహపడింది వసంత. ఉక్రోషం—కోపం— దుఃఖం—అభిమానం—ఇవన్నీ ఒక్కసారిగా ఆమె హృదయభాండాన్ని నింపివేసినయి.

గిరిజ ఎంత పిలిచినా వినిపించుకోకుండ— కనీసం వెనుదిరిగి చూడకుండ ఇంటికి వెళ్ళిపోయింది వసంత.

వసంత మళ్ళీ కనిపించకపోయినా ఉన్నదనే భావనతోటే కుశాలరావు మిగతా అరగంటకూడ ఆట సాగించి వరసగా రెండుగోల్సు చేశాడు తర్వాత.



వర్ జక్ గూడు ఔషధములకు ఒక టపునకు ఒక స్టాకిస్టును అహ్వానించెదము.



వాయిదా

ఎంత వెదికినా వసంత కనపడలేదు. గిరిజ, శ్యామల మాత్రం పళ్ళికిలించి చూస్తున్నారుగాని, వసంతమాత్రం కనపడటంలేదతనికి. వెనకాల ఎక్కడయినా నిలబడి, తన ఆట గొప్పతనాన్ని తిలకించుచుండవచ్చుననుకున్నాడు కుశాలరావు.

వసంతకు తనలోఉన్న గొప్పతనాన్ని చూపించడానికి ఈవిధంగా అవకాశం లభించినందుకు ఫుట్‌బాల్ ఆటకు—ఆట చూడడానికి వసంతను వప్పించి తీసుకువచ్చిన తన అనుంగుసోదరి గిరిజకు అభివందనాలు అంతర్గతంగా తెలుపుకున్నాడు.

క్లాసులో ఎన్నోసార్లు తన ఆధిక్యత నిరూపించుకోవటానికి ప్రయత్నంచేసినా, అది సాధ్యపడలేదు కుశాలరావుకు.

ఒకసారి ఇంగ్లీషు లెక్చరరుకు సరదాపుట్టి, జనరల్ నాలెడ్జి అనగా ప్రపంచజ్ఞానం అనబడే విషయంమీద ప్రశ్నలు అడగడం మొదలుపెట్టాడు.

"సూర్యుడు భూమధ్యరేఖమీద సంవత్సరానికి ఎన్నిసార్లు ఉంటాడు. ప్రపంచములో మహా నగరాలలో మొదటి మూడు ఏవి? మార్కోపోలో ఎవరు?" ఇత్యాది ప్రశ్నలు.

సరయిన సమాధానం చెప్పిన విద్యార్థులు సగర్వంగా చూస్తున్నారు. తప్పుగా, తెలివితక్కువగా సమాధానాలు చెప్పినవాళ్ళని మిగతావాళ్ళు ఎగతాళి చేస్తున్నారు. అందులో ఇంగ్లీషు లెక్చరర్‌కూడ భాగం పంచుకుంటున్నాడు.

ఆయన అడిగిన ఒక ప్రశ్నకు వసంతకూడ సరయిన సమాధానం చెప్పింది.

తనవంతు ఎప్పుడు వస్తుందా, ఎప్పుడు సమాధానం చెబుదామా అని ఉవ్విళ్ళూరుతున్న కుశాలరావువంతు రానేవచ్చింది.

'ఇంగ్లండ్ ఎక్కడ ఉన్నది' అని ప్రశ్న.

'లండనులో ఉన్నది సార్!' కుశాలరావు సమాధానం.

క్లాసంతా గొల్లుమన్నది. తనతప్పు తెలుసుకున్నాడు కుశాలరావు. నాలిక కొరుక్కుని బోలెడు సిగ్గుపడ్డాడు. అన్నిటికంటె బాధాకరమయిన సంగతి వసంత నవ్వడం.

ఇంగ్లీషులెక్చరరుమీద చెప్పరానికోపం వచ్చింది. తనను బోల్తాకొట్టించడానికే ఆప్రశ్నవేసి ఉంటాడు. తనను ఫూలుని చేశాడు. తను ప్రేమిస్తున్న వసంతముందు చులకనచేసి అవమానించాడు. ఇటువంటి పాపం ఊరికినే పోదని బామ్మ చాలామాట్లన్నది. ఆయనకుమాత్రం ఆడపిల్లలు లేరూ! వాళ్ళకు పెళ్ళీడురాకపోతుందా! వాళ్ళు ఎవరి ప్రేమలోనైనా పడకపోతారా! తనను అవమానించిన ఉసురు తగలకుండా పోతుందా!—దరిమిలా కుశాలరావు సమాధానపడ్డాడు.

ఆనాటినుంచి ఎంతో ప్రయత్నిస్తున్నాడు, వసంతముందు తన ప్రత్యేకత చూపించుకోవడానికి. కాని అట్టర్ ఫెయిల్యూరే!

నాటికి ఈనాడు సదవకాశం లభించింది. తన ప్రజ్ఞ చూపించి—మళ్ళీ మాట్లాడితే గ్రౌండంతా తానే అయి — విజృంభించి — వీర విహారంచేశి

రెండు గోల్సువేసి, అవతలవాళ్ళ ముఖాన నెత్తురు చుక్క లేకుండా చేసి, తన టీముకు ఘన విజయమూ—తద్వారా కీర్తిప్రతిష్ఠ లార్జించిపెట్టాడు!

దీనికి కారణం—తన శక్తిసామర్థ్యాలే కాకుండ వసంతకూడ అక్కడ నిలబడటం తనకు ఎంతో హుషారు ఇచ్చింది. టపీటపీమని రెండు గోలులు వేసిపారేశాడు. గోలువేసినప్పుడల్లా మిన్నంటిన హర్షధ్వానాలమధ్య వసంతను చూద్దామని ప్రయత్నం చేశాడుగాని, ఎక్కడా కనిపించందే! ఆఁ! వెనకాల ఎక్కడోనక్కిచూస్తూ ఉండిఉంటుంది.

ఈ దెబ్బతో ధైర్యంగా కలుసుకుని తన గొప్ప చెప్పుకోవచ్చు. మాటలు కలుపుకోవచ్చు. ఆమె నాయడల సానుభూతి చూపించవచ్చు.

'రేపే వాళ్ళింటికి వెళ్ళెదముగాక' అనుకున్నాడు కుశాలరావు.

ఆ ఉత్సాహంతోనే ఇంటికివచ్చి చెల్లెల్ని అడిగాడు. 'చూశావా మన తడాఖా!' అని.

'ఆ! చూశాముగాని, ఒళ్ళు దగ్గరపెట్టుకుని ఆడితే ఇంకా ఎక్కువ గోల్సు అయ్యేవి!' అన్నది గిరిజ.

'అసలు మీ ఆడవాళ్ళకు తృప్తి అనేది ఉన్నదా అని!......గెలవడం ప్రధానం—అయితే నువ్వు ఒక్కదానివే వచ్చావేంటి' అని అడిగాడు కుశాలరావు.

'ఒక్కదాన్ని ఏం ఖర్మ! చాలామంది వచ్చారు. గ్రౌండుకు నాలుగువేపులా ఉన్నారు' అంది గిరిజ అన్నను ఒక మాదిరిగా ఏడిపిస్తూ.

'ఇదసలే పెంకెరకం. అడిగిందానికి సూటిగా సమాధానం చెప్పదు. దీన్నడిగి ఉపయోగం లేదని ఊరుకున్నాడు.

ప్రేమలోపడిన పడుచువాళ్ళ సంగతే అంతని వెనకో ఆయన వ్రాశాడు పాటగా.

వసంతను ప్రేమించాననుకుని మురిసిపోయి, తటమటమవడం కుశాలరావుకు అలవాటయిపోయింది. ఇద్దరూ ఎదుటపడి ఒక మాట పలుకూ ఆడక పోయినా, ఆమె ఇష్టాయిష్టాలు, అభిరుచులు, అభిప్రాయాలూ, ఆదర్శాలు వగైరా లేమీ తెలుసుకోకుండానే వసంతను ప్రేమించాడు.

ఆమెతో హృదయం విప్పి (కనీసం నోరు విప్పి అయినాసరే ప్రస్తుతానికి) మాట్లాడటానికి అవకాశం దొరక్క గొప్పగా బాధపడిపోతున్నాడు ఇంత కాలంనుంచీ!

వసంతతండ్రి చాల సాధుస్వభావం గలవాడని వినికిడి. అందుచేత వాళ్ళ ఇంటికి వెళ్ళినంతమాత్రం చేత ప్రమాదమేమీ జరక్కపోవచ్చుననే ధైర్యం కుశాలరావుకు లేకపోలేదు. కాని, దానికి తగిన తెగింపు చొరవ మాత్రమే కొరతగా ఉన్నాయి.

వసంతకాలం ఎంత హాయిగా ఉంటుందో వసంత కూడ అంత అందంగా, బాగా ఉంటుంది. చూడడానికి రెండు కళ్ళు చాలవు. అందుకే కుశాలరావుకి నాలుగుకళ్ళు అయినయి.

ఎవ్వరూ ప్రేమించకుండా ముందుగా తనే ప్రేమించాడు వసంతను. కనుక కథలో హీరో హీరోయినూ తప్ప, విలను ఉండటానికి అవకాశం లేదు.

సుబ్బారావుకుమాత్రం ఈ విషయం తెలుసు. వాడు మంచివాడేగాని, ఈర్ష్య ఎక్కువ. ఎదుటివాడు మంచిపనిచేస్తే మెచ్చుకునే బుద్ధిలేదు. పయిగా వచ్చుకబుర్లు చెబుతాడు. గుండె అవిసిపోయే కబుర్లు చెబుతాడు.

ఎవరో ఒక స్టూడెంటు ఇలాగే ఎదురింటి మాష్టరి అమ్మాయిని ప్రేమించి—ఉత్తరాలు గట్రా రాసుకుని ఒకరికొకరు పలుకరించుకుని—త్వరలో పెళ్ళి చేసుకుందామనుకుని చేతులో చెయ్యి వేసుకుని ప్రమాణాలు చేసుకున్నాక—కొంత కాలానికి ఈ సంగతి ఆ పిల్లతండ్రికి తెలిసి నిలువునా మండిపోయి, కూతుర్ని కూకలేసి, ఎదురింటి గదిలో ప్రవేశించి స్టూడెంటును అనవలసిన మాటలు నాలుగూ దులిపేసి, బుద్ధిగా లేకపోతే మీ నాన్నకు ఈ సంగతి తెలియపర్చి, నిన్ను ఏంచేస్తానో చూడు—అని బెదిరించి వెళ్ళిపోయాడుట.

మరునటిరోజు పొద్దున తొమ్మిది గంటలవేళ స్టూడెంటు ఉన్న గదితలుపులు బద్దలుకొట్టి నలుగురూ ప్రవేశించి దూలానికి వేళ్ళాడుతున్న అతని బాడీని కిందకుదించి ఆత్మహత్య చేసుకున్నాడని పంచాయతీ చేశారుట.

"ఉండండి! మా అమ్మాయి కాసేపు సంగీతం పాడుతుంది." విందుకు వచ్చిన బంధువులతో సుందరమ్మగారు అన్నారు.

"మంచిదే. కాని ఇప్పుడు కాసేపు విశ్రాంతి తీసుకుంటే బావుంటుందేమో" చుట్టాలు నీళ్లు నమిలారు.

కాశీశ్వరరావు (మదనపల్లి)

అన్నీ ఇలాంటి కబుర్లే చెబుతూ ఉంటాడు సుబ్బారావు. ఆడపిల్లల్ని ప్రేమించడం చాల ప్రమాదకరంట!

ఆడపిల్లల్ని గాకపోతే ఇంకెవర్ని ప్రేమించాలో మరి!

అందుచేత ఏమయినాగాని రేపు ఉదయం వాళ్ళింటికి వెళ్ళి, ఆమె పరిచయభాగ్యం లభింప జేసుకోవాలి. అనుకున్నపని నెరవేరితే ఆంజనేయస్వామి ఎంత అడిగితే అంత ఇవ్వాలి. ఏమీ అడక్కపోతే అయిదు కొబ్బరికాయలయినా కొట్టాలి.

ఆ సంకల్పంతో తెల్లవార్లు నిద్రపట్టక తెల్లవారుఝామున నాలుగున్నరకే లేచి కాలకృత్యాలు తీర్చుకుంటుంటే బామ్మ లేచి మేలుకొలుపులుపాడటం మొదలు పెట్టింది.

గిరిజ నిద్రమత్తులోనే బామ్మను విసుక్కుంటున్నది.

అయిదుగంటలకే అన్నీ పూర్తిచేసుకుని గదిలో కూర్చున్నాడు, తూర్పువేపుచూస్తూ సూర్యుడి కోసం.

నిమిష మొక యుగం. యుగాయుగంగా గడుస్తున్నది. బామ్మ మేలుకొలుపు పాట ఇంకా వినవడుతూనే ఉంది.

కిటికీలోనుండి వచ్చే చల్లనిగాలి శరీరానికి చక్కలిగింతలు పెడుతున్నది. ఆనందపారవశ్యంలో తనువు తేలిపోతున్నది.

'నీవేనా నను పిలచినది—నీవేనా నను తలచినది—నీవేనా నా మదిలో నిలచి హృదయము కలవర పరచినది'......తీయగా, కమ్మగా పాడుకుంటూ గేటు తెరుచుకుని క్రోటన్సుమధ్యగా నడిచివెళ్ళి మెట్లెక్కి వరండాలో నిలబడిన కుశాలరావుకు కమనీయమయిన దృశ్యం కళ్ళబడింది.

అతనికోసమే ఎదురుచూస్తున్నట్టుగా వసంత సీతాకోకచిలుకలాగ అలంకరించుకుని సోఫాలో కూర్చుంది.

అతన్ని చూడగానే లేచి దగ్గరగావచ్చి చిరునవ్వుతో స్వాగతం పాడింది. విశాలమయిన హృదయం మీద వాలిపోయింది. సోలిపోయిందేమోననికూడా అనుమానం.

వసంత తలను ప్రేమగా నిమిరి, ఆమెను దగ్గరకు తీసుకున్నాడు.

'పైకి వెళ్దాం!' అంది. ఇద్దరూ చేయీ చేయీ కలుపుకుని మెలికలు తిరిగిన మెట్లమీదగా మేడ మీదకు వెళ్ళారు.

విశాలమయిన గది. అందులో అలంకరణ అంతా అత్యంతాకర్షణీయంగా ఉన్నది.

'వసంతా—నా హృదయానికి చక్కలిగింతా—నీవిదే నా వలవంతా!' కవిహృదయం ఉప్పెనలా పొంగి ప్రవాహంగా కుశాలరావు నోటినుండి ప్రవహింపసాగింది.

కిలకిలా నవ్వింది వసంత. ఆనవ్వులో ఏమి హాయి! ఎన్నో వీణలు వరుసగా అమర్చి, తీగలన్నీ ఒక్కసారిగా మీటితే ఎంతటి మధురమయిన ధ్వని కలుగుతుందో ఊహించడం కష్టం! శుకపికశారికలు సంగీతం పాడినట్లున్న దా కిలకిలారావం!

వయ్యారంగా రెండడుగులు వెనక్కువేసి నిలుచుంది వసంత.

ఆహా ఏమి ఆ నడకలో వయ్యారం! ప్రవరుని చూచిన వరూధిని'—చూచి ఝళం ఝళత్కటక మాచితవేగ పదారవిందయై లేచి"నట్లుగా ఉన్నది.

కుశాలరావు జన్మ ధన్యతపొందినంతగా పరవశమయిపోయి వసంతను పట్టుకుందామని చేతులు ముందుకు చాపాడు.

మధురానుభూతి కరిగిపోయింది. బల్లమీద నున్న గాజుగ్లాసు ఎగిరి కిందపడి ముక్కలు ముక్కలుగా మారి ఊరుకుంది.

'అబ్బబ్బబ్బ'.....బామ్మ, గిరిజ కలిసికట్టుగా లోపలినుంచి యుగళగీతం పాడుకుంటూ వచ్చారు.

'ఏమిట్రా! పొద్దున్నే భజన మొదలుపెట్టావ్' అన్నది గిరిజ నిద్రకళ్ళు నలుపుకుంటూ.

పొరపాటు గుర్తించాడు కుశాలరావు.

'ఏమీలేదు చెల్లాయ్! మరే—చెయ్యి తగిలి కిందపడి పగిలిపోయింది గ్లాసు' అన్నాడు.

పాడుగ్లాసు అక్కడ లేకున్నా బాగుండేది. ఎటువంటి కల కరిగిపోయింది అని ముక్కచెక్కలయిన గ్లాసును తిట్టుకున్నాడు.

క్యాలెండర్లు

నాణ్యమైన ఫోటో ఆఫ్‌సెట్ క్యాలండర్లకు మమ్ము సంప్రదించండి. క్యాలండరు బొమ్మలను క్యాలెండరు మ్యానుఫాక్చరర్లకు, ప్రింటర్లకు ప్రత్యేక ధరలకు సప్లయి చేయుదుము.
మంచికమీషనుపై పనిచేయుటకు సమర్థులైన ఏజంట్లు కావలెను. వ్రాయండి.

AJANTA ARTCALENDAR Mfg.Co
P. B. 255, MADRAS—1.
or P. B 962, Calcutta-1

శ్రీబాలాంజనేయ ప్రశ్న

సంతానము, రోగములు, గ్రహబాధలు, వివాహం, పారిపోయిన పశువులు, మనుష్యులయొక్క ఆచూకీ, దొంగిలించిన సొమ్ము, విడిపోయినభార్య మొదలగు కోరిన 5 ప్రశ్నలకు వెంటనే వ్రాసి పంపగలను. రూ 2 ఎం.ఓ. చేయండి. నెలలవారీగా 12 నెలలకు 1 సంవత్సరం జాతకము రూ 2. పూర్తి పేరు, జాబు వ్రాసిన టైము తెలిపిన చాలును.

హనుమాన్ జ్యోతిషాలయము,
10వ లైను, అరండల్ పేట, గుంటూరు 2.

వాయిదా

ప్రేమవల్ల మతికూడ చెడిపోతుంది కాబోలు. కాకపోతే ఎన్నడూలేనిది ఇవ్వాళ తెల్లవారు ఝామునే లేవడమేమిటి. తీయతీయని కలలు కనటమేమిటి! వేకువజామున వచ్చిన కలలు—బామ్మ చెప్పినట్లుగా ఫలించుగాక! ఆనక తను వెళ్ళగానే వసంత అలాగే స్వాగతమిచ్చి తనకు హృదయాన్నర్పిస్తే—ఒలింపిక్ గేమ్సులో పాతిక గోల్డుమెడల్సు సంపాదించినంత అదృష్టం! ఫుట్‌బాల్ టీముకు కెప్టెన్‌గా అయినంత ఆనందం!! ఇంటర్ కాలేజీ స్పోర్ట్సులో తమ జట్టు ఒకే ఒక గోలు తేడాతో గెలిచినంత సంతోషం. ఇంకా ఎంతో ఉల్లాసం!!

'పరధ్యాన్నం స్వాములవారూ కాఫీ తాగు చల్లారి పోతున్నది' అన్నది గిరిజ—అంతకుముందు రెండు నిమిషాలనుంచి పరకాయించి చూస్తున్న కారణం చేత.

ఉలిక్కిపడి గ్లాసు అందుకున్నాడు కుశాలరావు.

'బామ్మ మిరపకాయలు తీసుకువస్తున్నది' అర్థంకాకుండా అన్నది గిరిజ.

'ఎందుకు!' ఆముదంతాగిన మొహం పెట్టాడు కుశాలరావు.

'దిష్టి తీయడానికి'

'ఎవరికి'

'నీకు'

'నాకా!' ఆశ్చర్యపోయాడు కుశాలరావు.

'నిన్నటినుంచీ చూస్తున్నదిట నీ పిచ్చివాలకం. ఎవరికళ్ళో నీమీదపడి ఇలా అయిపోయావని బామ్మ అనుమానం' అన్నది గిరిజ.

'నిజంగా చెల్లాయ్! మరేం, బామ్మ మేధస్సు చాల మెచ్చుకోతగ్గది ...... కాదంటావా......నువ్వే చెప్పు!'

ఇంతలో రెండు గుప్పెళ్ళ ఎండుమిరపకాయలు తీసుకువచ్చి కుశాలరావుచుట్టూ ఎడాపెడా తిప్పి తీసుకుపోయి కుంపటినిప్పుల్లో పోసి, మళ్ళావచ్చి కళ్ళూ కాళ్ళూ తడి చేత్తో తుడిచి 'ఏం నాయనా! ఒళ్ళు నెప్పులు కూడా ఉన్నాయా!' అని అడిగింది మనమణ్ణి.

'ఏంలేదు బామ్మా! నువ్వేం కంగారుపడకు!' అని ధైర్యం చెప్పాడు.

'ఏమిటో పిచ్చి సన్నాసి' అనుకుని వెళ్ళిపోతున్న బామ్మగారికి ఎదురుగా మెట్లెక్కి లోపలికివస్తున్న ఒక ఆగంతకుని చూసి నెత్తిమీద ఆచ్ఛాదనం కొంచెం ముందుకు లాక్కుని నిలబడిపోయింది.

'కుశాలరావు మీ అబ్బాయేనాండీ' అని అడిగాడాయన.

'కాదునాయనా! నా మనవడు' అని సగర్వంగా చెప్పుకున్నది. 'మీ మనమణ్ణి కొంచెం పళ్ళు దగ్గర పెట్టుకుని మసలమనండి.'

'ఏమిటి నాయనా! ఏం జరిగింది .....అసలు మీరెవరు! పొద్దున్నే ఈ అఘాయిత్య మేమిటి!' బామ్మగారు ప్రశ్నలవర్షం కురిపించింది.

'మీకు పెళ్ళికావలసిన పిల్ల ఉన్నది గదా. కాలేజీలో చదువుతున్నదిగదా! అందరు పిల్లలూ అలాంటి వారే నన్నజ్ఞానం ఉండక్కర్లే!'

'కొంచెం తెలిసేట్టు చెప్పండి ఏం జరిగింది!'

'మా అమ్మాయి నిన్న సరదాగా ఫుట్‌బాలాట చూడటానికి వెళ్ళి, జనంలో నిలబడితే కావాలని మరీ నెత్తినపడేట్టు బంతి తన్నాట్ట మీ మనవడు. అంత పొగరా!'

లోపలనుంచి ఈ సంభాషణలు వింటున్న కుశాలరావుకు ఎదురుగా గిరిజ రెండుగా కనపడింది. అంతలోకి పౌరుషం వచ్చింది. ఏవేవో మాటలు మహా జోరుగా రానిస్తున్నాడు పొగరు గిర్రటా అంటున్నాడు. ఇంతకూ తను ఎవరి నెత్తిన బంతివేశాడు ఏమిటీ మిష్టరీ!

'వసంతావాళ్ళ నాన్నాగా రాయన. నిన్న నీవు వళ్ళు తెలీకుండా తన్నినబంతి వసంత నెత్తిన పడింది. అప్పుడే కోపంవచ్చి ఇంటికి వెళ్ళిపోయింది. ఇవ్వాళేమో ఈయన తగాదాకు వచ్చాడు' మెల్లిగా చెప్పింది గిరిజ.

వళ్ళు తెలీనంతకోపం వచ్చింది కుశాలరావుకు. విసురుగా బయటకు వచ్చాడు.

బామ్మ ఏదో సమాధానం చెబుతున్న దాయనకు.

'పళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడండి. పొగరు, గిగరూ అని పెద్ద పెద్ద మాటలాడుతున్నారు! అసలు మీ అమ్మాయిని మగరాయుడులాగ అంతమందిలోకి రమ్మన్న దెవరూ! వచ్చినతర్వాత ఏదో ప్రమాదవశాత్తు జరిగిన సంఘటనకు చిలువలు పలువలు కల్పించుకుని పరగడుపునే పోట్లాటకు రావడానికి సిగ్గులేదూ' అన్నాడు కుశాలరావు.

'ఊరుకోరా నాయనా! నేను సర్దిచెబుతాగా!' అన్నది బామ్మ మనవడి నరసింహావతారంచూసి హడలిపోయి.

ఆ వచ్చినాయన ఇంకా ఏమిటో అంటూనే ఉన్నాడు.

'ప్రమాదవశాత్తు జరిగిందట! చేసినతప్పు చాలక! ఇంకా దబాయింపు కూడాను! చూడు నిన్నేం చేస్తానో ప్రిన్సిపాల్‌తో చెప్పి.'

ఆయన మాటలు పూర్తికాకుండానే అందుకున్నాడు కుశాలరావు! 'ప్రిన్సిపాలుతోకాదు, యూనివర్సిటీ రిజిస్ట్రార్ అడ్రసు ఇస్తాను' వెళ్ళి ఆయనతో చెప్పుకోండి. నలుగురూ చేరకముందే మర్యాదగా ఇంటికి వెళ్ళండి. ఇటువంటి తొందరపనులు తలపెట్టడం అంత ఆరోగ్యకరంకాదు' అని ఓ చిన్న సలహాయిచ్చి, ఆ వచ్చినాయన్ని భుజంమీద చేయివేసి బయట వీధిలోదాకా సాగనంపివచ్చాడు.

మనసంతా చీకాకయిపోయింది. వసంతట వసంత! ఆదివారం సంతలాగ. ఆమె మొహంలోనే ఉంది అసలు—వెధవ గుణాలు—అంతా ముచ్చు వ్యవహారం.

చాలా చీకాకుపడిపోయి ప్రస్తుతం ప్రేమించడం వాయిదావేసుకున్నాడు కుశాలరావు. ★